నేడు విద్యుత్ ఉండని గ్రామాలు

శంషాబాద్ రూరల్, జనవరి 2 : మండలం లోని వివిధ గ్రామాల్లో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పెద్దషాపూర్ సబ్‌స్టేషన్ ఏఈ సురేష్‌రెడ్డి గురువారం తెలిపారు. శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 వరకు తిరిగి 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రామంజాపూర్ ఫీడర్‌లో విద్యుత్ తీగల మర మ్మతులతో పాటు విద్యుత్ లైన్ల కింద ఉన్న చెట్లను తొలగించడం కోసం మండలంలోని కవేలిగూడ,రామంజాపూర్,బోటిగూడ,రామం జాపూర్‌తండా గ్రామాలలో విద్యుత్ సరఫ రాలో నిలిపివేస్తామని అందుకు ప్రజలు విద్యు త్ శాఖ అధికారులకు సహకరించాలన్నారు.

టీజీ సెట్ సర్టిఫికెట్ల జారీ ప్రారంభం

టీఎస్ సెట్ సర్టిఫికెట్ల జారీని ప్రారంభించి, అభ్యర్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న అధికారులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 2: తెలం గాణ స్టేట్-స్టేట్‌లెవెల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీజీ సెట్) సర్టిఫికెట్ల జారీని అధికారులు గురు వారం ప్రారంభించారు. గతేడాది మేలో విడు దల చేసిన నోటిఫికేషన్ ప్రకారం సెప్టెంబర్ 10 నుంచి మూడు రోజుల పాటు ఆన్‌లైన్ విధా నంలో పరీక్షలను నిర్వహించారు. ఫలితాలను నవంబర్ 16న విడుదల చేశారు. ధ్రువపత్రాల పరిశీలన పూర్తైన అనంతరం సర్టిఫికెట్ల జారీని మొదలుపెట్టారు. ఓయూ పరిపాలనా భవ నంలో నిర్వహించిన కార్యక్రమంలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, సెట్ మెంబర్ సెక్రెటరీ, ఓయూ రిజి స్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితేం దర్ కుమార్ నాయక్ చేతుల మీదుగా సర్టిఫికె ట్లను జారీ చేశారు. అర్హత సాధించిన అభ్య ర్థులు తమ సర్టిఫికెట్లను సెట్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఒరిజినల్ అక్‌నాలెడ్జ్‌మెం ట్ స్లిప్‌తో వచ్చి తీసుకోవచ్చని పేర్కొన్నారు.

కంకర పోసి.. వదిలేశారు

దుమ్ము దూళితో ఇబ్బందులు పడుతున్న స్థానికులు

త్వరగా రోడ్డు వేయాలనిపలువురి విజ్ఞప్తి

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ గ్రామంలో రోడ్లు దుమ్ము రేపుతున్నాయి.కిస్మత్‌పూర్‌లోని శాసనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ నివాసం ముందు నుంచి ఉన్న రోడ్డులో రోడ్డు వేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఇందుకోసం కొన్ని రోజుల క్రితం అ రోడ్డు వెంట కంకర పోసిన అధికారులు రోడ్డు వేయకుండా వదిలేశారు.దీంతో ఆ రోడ్డు వెంట ఉన్న ఇండ్లల్లోకి దుమ్ము దూళి చేరి ఇబ్బందులు పడాల్సివస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు పట్టించుకుని రోడ్డు వేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.
– బండ్లగూడ,జనవరి 2:

నూతన సంవత్సర శుభాకాంక్షలు

నూతన సంవత్సరం సందర్భంగా రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ నాయకులు రావుల జంగయ్య గురువారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీని మరింత బలోపేతం చేయాలని కేటీఆర్ పేర్కొన్నట్లు రావుల జంగయ్య తెలిపారు. – బండ్లగూడ

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కవితను గురువారం మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు పట్లోళ్ల రూపారెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమ, అన్ను, రాజేశ్వరి, హరి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. – మణికొండ

ఏబీ.బర్ధన్ సేవలు మరువలేనివి

హిమాయత్‌నగర్‌లో బర్ధన్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నేతలు

హిమాయత్‌నగర్,జనవరి2: నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పార్టీకి,సమాజానికి సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కీర్తి శేషులు ఎ.బి.బర్ధన్ అందించిన సేవలు మరువలేనివని సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా,జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. ఏబీ.బర్ధన్ వర్ధంతి సందర్భంగా గురువారం హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్‌లో బర్ధన్ చిత్ర పటానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి కమ్యూనిస్టు భావాలను పుణికి పుచ్చుకుని దేశంలో ఎన్నో విప్లవాత్మక ఉద్య మంలో భాగస్వాములయ్యారని,సమకాలీన రాజకీయాల్లో బర్ధన్ ఆదర్శప్రాయుడని కొనియాడారు.ఆయన స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని ప్రజ లకు వారు పిలుపు నిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బాలనర సింహ,నేతలు ఆర్.అంజయ్యనాయక్,ఆరుట్ల రాజ్‌కుమార్, ఓరుగంటి యాదయ్య, గోవింద్,శ్రీరాములు,దశరథ్,నరసింహ,అంజయ్య పాల్గొన్నారు.

చైనా మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్

అబిడ్స్, జనవరి 2 : సంక్రాంతిని పురస్కరించుకొని చైనామాంజా విక్రయాలు జర గకుండా నిరోధించేందుకు పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అక్టోబర్ పదో తేదీ నుంచి ప్రారంభమైన ఈ స్పెషల్ రైడ్స్‌లో మొత్తం 18 కేసులు నమో దు చేసి 22 మందిని అదుపులోకి తీసుకుని 1094 చైనా మాంజా చరకలను స్వాధీనం చేసు కున్నారు. సౌత్, వెస్ట్ జోన్ అదనపు డీసీపీ అశ్ఫక్ మంగళ్‌హాట్ ఇన్‌స్పెక్టర్ మహేశ్ గౌడ్‌తో కలిసి వివరించారు.

సమష్టికృషి వల్లే ఉన్నత స్థాయికి .. వజ్రోత్సవవాలు, నూతన సంవత్సర వేడుకలను ఉత్సాహంగా పూర్తి చేసిన సభ్యులంతా అదే సమష్టికృషితో పనిచేస్తే దేశం లోనే మన వర్సిటీకి మంచి పేరు తీసుకురాగలమని ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి అల్దాస్ జానయ్య అన్నారు. గురువారం ఆయన ఉద్యోగుల సమక్షంలో నూతన సంవత్సరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. – వ్యవసాయ యూనివర్సిటీ , జనవరి 2

రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజు,కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాముడు యాదవ్,పెంటయ్య యాదవ్, కీర్తి, దుర్గేష్, శాంతినాయక్, ఇస్మాయిల్,జావిద్,క్రిష్ణ,మహేష్, ఈవీఎస్,చందు,రాజ్‌కుమార్,వినోద్ తదితరులు పాల్గొన్నారు. – బండ్లగూడ,జనవరి 2

మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును గురువారం మణికొండ, నార్సింగి మున్సిపాలిటీలకు చెందిన బీఆర్ఎస్ నేతలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ఆరిఫ్, గుట్టమీది నరేందర్, గోరుకంటి విఠల్ తదితరులు పాల్గొన్నారు.– మణికొండ

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కార్యాలయానికి గురువారం పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం కొనసాగుతుందని ఎమ్మెల్యే మాగంటి పేర్కొన్నారు. – బంజారాహిల్స్,జనవరి 2:

కుమ్మరులకు విద్యుత్ సారెలు పంపిణీ



కుమ్మరులకు విద్యుత్ సారెలు పంపిణీ చేస్తున్న కేవీఐసీ చైర్మెన్ మనోజ్ కుమార్

జూబ్లీహిల్స్, జనవరి 2 : కుండలు చేయ డంలో సానుకూలత కల్పించేందుకు కుమ్మ రులకు విద్యుత్ సారెలు పంపిణీ చేస్తున్నట్లు కేవీఐసీ చైర్మెన్ మనోజ్ కుమార్ తెలిపారు. గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి పథకం, ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమా లలో భాగంగా తెలంగాణలో వివిధ రంగాల కళాకారులకు విస్తృతంగా వృత్తి పనుల యంత్రాలు పంపిణీ చేస్తున్నట్లు తెలి పారు. గురువారం యూసుఫ్‌గూడలోని నిమ్స్‌మేలో ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ (కేవీఐసీ) ఆధ్వర్యంలో 100 మంది కుమ్మరులకు ఎలక్ట్రిక్ పోటరీ వీల్స్, 20 మంది యువతకు మొబైల్ రిపేరింగ్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా మొబైల్, బ్యూటీషియన్ కోర్సులలో శిక్షణ పొందిన యువతీ యువకులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలి

శ్రీరామ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న దృశ్యం

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 2: సేవా కార్యక్ర మాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావా లని నవయువ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి అన్నారు. క్లబ్ 23వ వార్షికో త్సవాన్ని పురస్కరించుకొని గురువారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ ప్రభుత్వ పాఠశాలల్లో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. అలాగే విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ క్లబ్ స్థాపించి 23 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. వివిధ కాలనీల సమస్యల పరిష్కారం కోసం కీలక పాత్ర పోషిస్తున్నామన్నారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు డి.శంకర్ మాట్లాడుతూ క్లబ్ స్వచ్ఛందంగా ముందుకొచ్చి పాఠశాలలో సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభి నందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రమేష్‌రెడ్డి, సలహాదారులు కొంపల్లి జగదీష్, రాజు, కె.కృష్ణారెడ్డి, కిశోర్ రెడ్డి, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు శుభాకాంక్షలు

నూతన సంవత్సరాన్ని పురస్కరించు కుని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గురువారం సీఎం రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. – బంజారాహిల్స్, జనవరి 2

వ్యాపార సమయాలు పెంచాలి

ఏసీపీ కె. వెంకట్‌రెడ్డిని కోరిన చిరు వ్యాపారులు

అబిడ్స్, జనవరి 2 : గోషామహాల్ నియోజకవర్గంలో చిరు వ్యాపారాలు చేసుకునే వారికి రాత్రి వేళల్లో మినహా యింపు ఇవ్వాలని గోషామహాల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఎం. ఆనంద్‌కుమార్‌గౌడ్ కోరారు. గురువారం ఆయన గోషామహాల్ ఏసీపీ కె. వెంకట్‌రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. ధూల్‌పేట్, మంగళ్ హాట్, జుమ్మెరాత్‌బజార్ తదితర ప్రాంతాల్లో చిరు వ్యాపారులు సంక్రాంతి పండుగను పురస్కరించు కుని పతంగుల విక్రయాలను చేపడ్తా రని, రాత్రి పది గంటలకు వారి వ్యాపా రాలను మూసి వేయిస్తుండడంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని వ్యాపార సమయాలను పెంచాలని కోరారు. ఇందుకు ఏసీపీ సానుకూలంగా స్పందించినట్లు ఆనంద్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

ఖైరతాబాద్ డబుల్ బెడ్రూంకు వెళ్లే దారిలో పెట్టిన డబ్బాలు

సీజ్ చేసిన డబ్బాలు ఇలా..

పోయేదెట్లా..!

పోలీసుల నిర్లక్ష్యం.. ఇబ్బందుల్లో స్థానికులు

ఖైరతాబాద్, జనవరి 2 : జీహెచ్ఎంసీ సీజ్ చేసిన డబ్బాలను నిర్ల క్ష్యంగా తెచ్చి రోడ్డుపై పడేశారు. ఫలితంగా ఆ రోడ్డు పై వెళ్లే పాదచా రులు, వాహనదారులకు ఇక్కట్లు తప్పడం లేదు. ఫుట్‌పాత్, రోడ్లపై చిరు వ్యాపారాలు చేసుకునే వారి డబ్బాలు, తోపుడు బండ్లను ఏడాది కాలంగా జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వాటిని ఖాళీ ప్రదేశాలు, మైదానాల్లో పెట్టాల్సి ఉంది. కాని అధికారుల నిర్లక్ష్యం వల్ల సిబ్బంది వాటిని తీసుకొచ్చి ఖైరతాబాద్‌లోని ఇందిరా నగర్ డబుల్ బెడ్రూంకు వెళ్లే ప్రధాన దారిలో పడేశారు. దీంతో వాహ నాల రాకపోకలకు, పాదచారులకు సైతం ఇబ్బంది కరంగా మారింది. తుప్పు పడుతున్న ఆ డబ్బాలు, తోపుడు బండ్లు మూగ జీవాలకు ఆవాసంగా మారాయి. 210 గృహాల్లో నివసించే వారు ఈ దారినే వినియోగించుకుంటారు. అంతేకాకుండా ఈ దారిలో ఉన్న లేక్‌పా ర్కుకు వచ్చే వాహనదారులకు పార్కింగ్ లేకుండా పోయింది. ఫలి తంగా రోడ్లపైనే పార్కింగ్ చేస్తుండడంతో వారికి పోలీసులు చలాన్లు విధిస్తున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి సీజ్ చేసిన డబ్బాలు, బండ్లను తొలగించాలని డబుల్ బెడ్రూం గృహ వాసులు కోరుతున్నారు.

ల్యాప్‌టాప్ మాయం

బంజారాహిల్స్,జనవరి 2: స్నాక్స్ కొనుకుందామని బైక్ పార్క్ చేసి షాపు లోపలికి వెళ్లివచ్చేసరికి ల్యాప్ టాప్ మాయమైన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసు కుంది. వివరాల్లోకి వెళ్తే..అమీర్‌పేటలో నివాసం ఉంటున్న ప్రతీక్ భార్గవ రాయదుర్గంలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. మంగళవారం రాత్రి డ్యూటీనుంచి తిరిగి వస్తున్న ప్రతీక్ కృష్ణానగర్ సమీ పంల్లోని ఓ దుకాణంలో స్నాక్స్ తీసు కునేందుకు వెళ్లాడు. 5 నిమిషాల్లో బైక్ వద్దకు తిరిగి రాగా బైక్ మీద పెట్టిన ల్యాప్‌టాప్ బ్యాగ్ మాయమైంది. ఈ మేరకు బాధితుడు ప్రతీక్ భార్గవ్ గురు వారం ఉదయం జూబ్లీహిల్స్ పోలీసు లకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

శంషాబాద్ రూరల్, జనవరి 2: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటనలో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చినట్లు సీఐ నరేందర్‌రెడ్డి తెలిపారు. డిసెంబర్ 29న హైదరాబాద్- బెంగ ళూరు జాతీయ రహదారిలో శంషా బాద్ మండలంలోని గండిగూడ వద్ద నిలబడి ఉన్న టీఎస్ 07జీఎల్ 9819 బోర్‌వెల్ వాహనం చెడిపోవడంతో రోడ్డు పక్కన నిలిపారు.అదే సమయం లో శంషాబాద్ వైపు నుంచి షాద్‌నగర్ వైపు వెళ్తున్న టీఎస్ 15ఎఫ్‌డీ 3207 నంబర్‌గల బైక్ ఢీకొనడంతో బైక్‌పై వస్తున్న ఇద్దరికి గాయాలయ్యాయి. ఘ టనా స్థలానికి చేరుకున్న పోలీసులు చికిత్స నిమిత్తం వారిని ఉస్మానియా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ డిసెంబర్ 31న నర్సింహ అనే వ్యక్తి మృతి చెందాడు. దీంతో గాయపడి చికిత్స పొందుతున్న శ్రీని వాస్ నుంచి కొన్ని వివరాలు సేకరిం చగా నర్సింహ అనే వ్యక్తి తనకు ఒక్క రోజు ముందు లేబర్ అడ్డాలో పరి చయం అయిన్నట్లు తెలిపారు. ఇద్దరం కలిసి వనపర్తి వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగిన్నట్లు పోలీసులకు వివరించారు. నర్సింహ అనే వ్యక్తి బైక్‌ను ఐడియా బొల్లారం పోలీస్‌స్టే షన్ పరిధిలో దొంగలించి పారిపోతు న్నట్లు గుర్తించామని పోలీసులు తెలి పారు. నర్సింహ పూర్తి వివరాల కోసం విచారణ చేపడుతున్నామన్నారు. ఐడి యా బొల్లారం పోలీస్‌స్టేషన్ పరిధిలో బైక్ పోగొట్టుకున్న వ్యక్తి ఫిర్యాదుతో కేసు నమోదు చేశామన్నారు. ఎవరి కైనా సమాచారం తెలిస్తే శంషాబాద్ పోలీస్‌స్టేషన్ 94906 17213, 871266 3308 నంబర్లకు సమా చారం ఇవ్వాలని కోరారు.

పేదలకు లబ్ధి చేకూరాలి

జూబ్లీహిల్స్, జనవరి 2 : ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయా లని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రహ్మత్‌నగర్ వార్డు కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఏఎంసీ బాలరాజ్‌తో కలిసి ఇంది రమ్మ ఇండ్ల సర్వేపై సమావేశం నిర్వహించారు. అనంతరం యూసు ఫ్‌గూడలోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో 19 వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానాతో సమావేశమై సర్వే పారదర్శకంగా నిర్వహించి ఇండ్లు లేని నిరుపేదలకు లబ్ధిచేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూసీడీ డీపీఓ వెంకటకిషన్ రావు, సర్వే సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

యూసుఫ్‌గూడలోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న డీసీ జాకియా సుల్తానా

బీఈ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 2: ఉస్మానియా యూని వర్సిటీ పరిధిలోని బీఈ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించను న్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశి కాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని విభాగాల బీఈ (ఏఐసీ టీఈ) కోర్సుల మూడో సెమిస్టర్ మెయిన్ పరీక్ష ఫీజును ఈనెల 6వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను ఈ నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివ రాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసు కోవచ్చని సూచించారు.

బీఎఫ్ఏ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 2: ఉస్మానియా యూని వర్సిటీ పరిధిలోని బీఎఫ్ఏ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఎఫ్ఏ ఫొటోగ్రఫీ, అప్లైడ్ ఆర్ట్స్, పెయింటింగ్ కోర్సుల మూడు, ఐదు, ఏడు, తొమ్మిదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల 7వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

బీఈ కోర్సుల పరీక్ష రీవాల్యుయేషన్ ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 2: ఉస్మానియా యూని వర్సిటీ పరిధిలోని బీఈ కోర్సుల పరీక్ష రీవాల్యుయేషన్ ఫలితా లను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినే షన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని విభా గాల బీఈ (సీబీసీఎస్), బీఈ (నాన్ సీబీసీఎస్) కోర్సుల సెమి స్టర్ పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www. osmania. ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

షియా ముస్లింలకు ఎమ్మెల్సీ ఇవ్వాలి

సమావేశంలో మాట్లాడుతున్న వెంకట రఘు

ఖైరతాబాద్, జనవరి 2 : రాష్ట్రంలోని షియా ముస్లింలకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని న్యాయవాది వెంకటరఘు కోరారు. లక్డీకాపూ ల్‌లోని షియా సివిల్ కౌన్సిల్ ఫర్ సోషల్ స్టడీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షియా ముస్లింలను ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని, ఫలితంగా చట్టసభల్లోకి వెళ్లలేకపోతున్నా రన్నారు. పాలక ప్రభుత్వాలు హామీ ఇస్తున్నాయి తప్ప పట్టించుకో వడం లేదన్నారు. గవర్నర్ కోటాలో ముస్లింలకు ఎమ్మెల్సీ కేటాయిం చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని పది లక్షల మంది షియా ముస్లిం ల సంతకాలు సేకరించినట్లు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం స్పందించి గవర్నర్‌కు సిఫారసు లేఖ పంపించాలన్నారు. ఈ సమావేశంలో మహ్మద్ అలీ హైదర్, ముస్తాక్ హుస్సేన్, సయ్యద్ ఆస్కర్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు స్టడీ టేబుళ్ల అందజేత

బన్సీలాల్‌పేట్, జనవరి 2: పద్మారావునగర్‌లోని జీహెచ్ఎంసీ పార్కులో ఆర్‌జే ఇన్‌స్పిరేషన్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు స్టడీ టేబుళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌కంట్యాక్స్ కమిషనర్ జీవన్‌లాల్ మాట్లాడుతూ సమాజంలో ఒంటరి మహిళలకు కుటుంబ పోషణ ఎంతో కష్టంగా ఉంటుందని, అలాంటి వారి పిల్లల చదువు కోసం ప్రోత్సాహం అందించడం అభి నందనీయమని అన్నారు. అనంతరం రాధే, రాధే గ్రూప్ ఆధ్వర్యంలో చిన్నారుల కోసం ఉచిత నేత్ర, దంత వైద్య శిబిరం నిర్వహించారు. పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలన్నారు.